జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ తోడ్పడాలి : కలెక్టర్

కలెక్టర్ హనుమంతరావుకు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 3 : నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, డీసీపీ రాజేశ్‌చంద్ర, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్ తదితరులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందుకు నడిపించాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వివిధ మండలాల తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

మోత్కూరు, జనవరి 3 : బీఆర్ఎస్ నాయకుడు, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డికి చెందిన రచ్చ కెమీ టెక్నాలజీస్ క్యాలెండర్‌ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. లక్ష్మీనర్సింహారెడ్డి హైదరాబాద్‌లో జగదీశ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈఓ సత్యనారాయణ

భూదాన్ పోచంపల్లి, జనవరి 3 : పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదవడం, రాయడం వంటి బేసిక్ అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయాలని, టీచర్లు లేకుంటే స్థానికుల సహకారం తీసుకుని వలంటీర్లతో బోధన చేయించాలని సూచించారు. జిల్లాలో లాంగ్ లీవ్ పెట్టిన 16 మంది ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేయాలి

వలిగొండ : ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేయాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్య కోసం పాఠశాలలను స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి : ఎంఈఓ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ రమేశ్

రాజాపేట, జనవరి 3 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లిషు ఒలింపియాడ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందా రమేశ్ మాట్లాడుతూ మాతృ భాషతోపాటు ఇంగ్లీష్ కూడా మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. రోజూ మాట్లాడటం ద్వారా భాషపై ఎక్కువ పట్టు సాధించవచ్చని తెలిపారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో చల్లూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్.అక్షయ ప్రథమ, రఘునాథపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎం.అజయ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతిని బొందుగుల హైస్కూల్ విద్యార్థి ఎస్‌డీ సదియా అందుకున్నారు. ఇంగ్లీష్ ఎలక్యూషన్‌లో రఘునాథపురం పాఠశాల విద్యార్థిని వై.పూర్వి ప్రథమ, రాజాపేట హైస్కూల్‌కు చెందిన కె.రిషిత ద్వితీయ, పాముకుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఆర్.అఖిల్ కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో రాజాపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, ఈఎల్ టీఏ మండల కన్వీనర్ కె.రమేశ్, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన వైద్యాధికారుల బృందం

కొండమడుగు పీహెచ్‌సీని సందర్శించిన వైద్యాధికారులు

బీబీనగర్, జనవరి 3 : అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాంగా మండలంలోని కొండమడుగు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్యాధికారుల బృందం శుక్రవారం సందర్శించింది. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను పరీక్షించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు.

కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని, పీహెచ్‌సీ డాక్టర్ శ్రవణ్, సూపర్‌వైజర్లు నాగజ్యోతి, డాక్టర్లు శ్రీనివాస్, కీర్తి, వీణ, అరుణ, నర్సింగ్ ఆఫీసర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలి : సీపీఎం

ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, జనవరి 3 : మండల కేంద్రంలోని నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తాసీల్దార్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హన్మంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ చిట్యాల – భువనగిరి మెయిన్ రోడ్డులో ఉన్న నేతాజీ క్లబ్‌లో గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించారని, అనంతరం నిరుపయోగంగా మారిందని అన్నారు. ఆ స్థలాన్ని అన్యాక్రాంతం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గాదె నరేందర్, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, వెంకన్న, సంతోష్, వెంకటేశ్వర్లు, సురేశ్, వెంకట్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకం

- జిల్లా వ్యాప్తంగా తొలి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి

మోత్కూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

తాజ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

యాదగిరిగుట్ట, జనవరి 3 : జ్ఞానజ్యోతి సావిత్రి బాయి పూలే 194వ జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించి సావిత్రి బాయి సేవలను కొనియాడారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి, ఎన్‌డబ్ల్యూఎఫ్ఐ, తెలంగాణ మహిళా సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

ఆలేరు రూరల్, జనవరి 3 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

కొలనుపాక చెరువులు నింపాలని వినతి

ఆలేరు రూరల్, జనవరి 3 : మండలంలోని కొలనుపాక, రాఘవాపురం చెరువులు నింపాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుక్రవారం కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ త్వరలో చెరువులు నింపే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కారును వెనుక నుంచి ఢీకొట్టిన రెడీమిక్స్ వాహనం

- ఇద్దరికి గాయాలు

కారును ఢీకొట్టడంతో పల్టీ కొట్టి నుజ్జునుజ్జయిన కారు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 3 : కారును వెనుక నుంచి రెడీమిక్స్ వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పట్టణ శివారులోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కలెక్టరేట్‌లోని సీటీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌టీఓ శ్రవణ్‌కుమార్, రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ శుక్రవారం ఉదయం కారులో ఆఫీసుకు వెళ్తున్నారు. మార్గమధ్యలో రాయగిరి అరోరా ఇంజినీరింగ్ కళాశాల వద్ద భువనగిరి నుంచి సిమెంట్ రెడీమిక్స్ లోడ్‌తో వచ్చిన వాహనం అతివేగంతో కారును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న శ్రవణ్‌కుమార్, సుదర్శన్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్‌హెచ్‌ఓ వారణాసి సంతోష్‌కుమార్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

బీబీనగర్, జనవరి 3 : మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన మార్త కన్నయ్య (75) పదిహేను రోజులుగా కనిపించడం లేదని ఆయన మనువడు మార్త నరేష్ తెలిపారు. స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పా. కన్నయ్య గతంలోనూ ఇంటి నుంచి వెళ్లిపోయి దివ్యక్షేత్రాల వద్ద ఉండేవాడని, వెతికి ఇంటికి తీసుకొచ్చామని అన్నారు. ఇప్పుడు పదిహేను రోజుల క్రితం చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఆచూకీ లభిస్తే 8008089671 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.

బెల్టు షాపుపై పోలీసుల దాడి

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్ 3 : మండలంలోని పంతంగి గ్రామంలో శుక్రవారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణంపై పోలీసులు దాడి చేశారు. గ్రామానికి చెందిన ఆనగంటి ముత్యాలు కిరాణం షాపులో నిల్వ చేసిన 30 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

ఆర్థిక సాయం

వలిగొండ, జనవరి 3 : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన రాచమల్ల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. పైళ్ల వెంకట్‌రెడ్డి, శాలిని దంపతులు సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి గ్రామస్తులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మంచోజు విష్ణుచారి, ఈతాప రాములు, ఈతాప మల్లేశం, జంగయ్య, జహంగీర్, మొగిలిపాక నర్సింహ, పైళ్ల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కుల వివక్షపై పోరాడిన యోధురాలు సావిత్రి బాయి పూలే

- ఐద్వా ఆలిండియా కోశాధికారి ఎస్.పుణ్యవతి

భువనగిరి అర్బన్ : సాయిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఐద్వా నాయకులు

భువనగిరి అర్బన్, జనవరి 3 : సనాతన ధర్మంపై, కుల వివక్షపై పోరాడిన సామాజిక విప్లవ యోధురాలు సావిత్రిబాయి పూలే అని ఐద్వా ఆల్ ఇండియా కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా పట్టణంలోని బహార్‌పేటలో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ బాలికల విద్య కోసం కృషి చేసిన విప్లవ యోధురాలు అన్నారు. దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా మహిళలకు ఆమె చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనూరాధ, నాయకులు కల్లూరి నాగమణి, మాయ రాణి, అంబటి లలిత, యాదమ్మ, సునీత, కమలమ్మ, లక్ష్మి, పోచమ్మ పాల్గొన్నారు.

సమ్మెపై మొండి వైఖరి వీడాలి : ఏఐటీయూసీ

మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు

భువనగిరి అర్బన్, జనవరి 3 : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె పట్ల అధికారులు మొండి వైఖరి విడనాడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని కోరుతూ సివిల్ సప్లయ్ హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని భువనగిరి సివిల్ సప్లయ్ గోదాం వద్ద హమాలీలు చేపట్టిన నిరసన మూడో రోజు కొనసాగింది. శుక్రవారం హమాలీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని మూడ్రోజుల నుంచి సమ్మె చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రేషన్ బియ్యం, స్కూళ్లు, హాస్టళ్లకు బియ్యం వేయాలని, సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కార్మికులపై ఒత్తిడి తేవడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా జీఓ విడుదల చేయాలని, లేకుంటే సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ సభ్యుడు సామల శోభన్‌బాబు, నాయకులు పరశురాములు, పిన్నం జగన్, ముడుగుల స్వామి, సత్యనారాయణ, కిష్టయ్య, నరేశ్, నర్సింహ, స్వామి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : తేజోనిధి

రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టోల్ ప్లాజా జీఎం తేజోనిధి

బీబీనగర్, జనవరి 3 : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని టోల్ ప్లాజా జీఎం తేజోనిధి అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసంలో భాగంగా మండలంలోని గూడూరు టోల్ ప్లాజాలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఈ కోటిలింగం, హెచ్ఓయూ శ్రీనివాస్, మేనేజర్ సుధీర్, రాకేశ్, అనిల్, వివేక్, టోల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామానంద తీర్థ సంస్థ చైర్మన్‌గా కిశోర్‌రెడ్డి

బాధ్యతలు స్వీకరించిన కిశోర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జనవరి 3 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్‌గా డాక్టర్ ఎన్.కిశోర్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం రామానంద సంస్థలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మి, నాయకులు తడక వెంకటేశ్, తడక రమేశ్, పాక మల్లేశ్‌యాదవ్, లవకుమార్, కరుణాకర్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

అండర్ - 23 క్రికెట్ పోటీలకు జలాల్‌పూర్ యువకుడు

సాయిసంతోష్

భూదాన్ పోచంపల్లి, జనవరి 3 : బీసీసీఐ నిర్వహిస్తున్న అండర్ – 23 క్రికెట్ ట్రోఫీకి మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన రాపోలు సంతోష్ ఎంపికయ్యాడు. 2024–25 సీజన్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించే బీసీసీఐ మెయిన్స్ అండర్–23 స్టేట్ ఏ ట్రోఫీ కోసం జరుగనున్న పోటీలకు అరుణాచల్‌ప్రదేశ్ జట్టు తరపున ఆడనున్నాడు. రాపోలు సంతోష్ దేశవాళి క్రికెట్‌లో ఫాస్ట్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడు. సంవత్సర కాలంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన వివిధ టోర్నమెంట్లలో సంతోష్ పాల్గొన్నాడు. హైదరాబాద్‌లో అవకాశాలు దొరకకపోవడంతో అరుణాచల్‌ప్రదేశ్‌కు వెళ్లాడు. అతనిలోని ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు సంతోష్‌ను అరుణాచల్‌ప్రదేశ్ అండర్ – 23 జట్టుకు ఎంపిక చేశారు. జాతీయ స్థాయి అండర్ –16, అండర్ – 17, స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2024–25 సీజన్లకు అరుణాచల్‌ప్రదేశ్ జట్టు నుంచి ఆడడానికి పిలుపు రావడంతో సంతోష్ హర్షం వ్యక్తం చేశాడు. ఐపీఎల్‌లో ఆడడం తన చిరకాల వాంఛ అని పేర్కొన్నాడు.

'క్రీడాకారులకు స్ఫూర్తి పూల నాగయ్య'

పూల నాగయ్య దంపతులను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, చిత్రంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

ఆలేరు టౌన్, డిసెంబర్ 3 : ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరులోని లక్ష్మీ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పూల నాగయ్య పదవీ విరమణ అభినందన సభలో వారు మాట్లాడారు. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారులను తయారు చేయడంలో నాగయ్య సఫలీకృతుడయ్యాడన్నారు. క్రీడాకారులకు అనుక్షణం వెన్నంటే ఉంటూ విజయం దిశగా పయనించేశారని కొనియాడారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది క్రీడాకారులను వెలికితీసిన ఘనత నాగయ్యకే దక్కుతుందన్నారు. అంతకుముందు సావిత్రి బాయి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ కొండల్‌రావు, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మహిళా సహకార సంఘం చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి, జనగాం ఉపేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్రిమార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ప్రభుత్వ విప్

అగ్రిమార్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్, డిసెంబర్ 3 : రైతుల సౌలభ్యం కోసమే అగ్రిమార్ట్‌ను ఏర్పాటు చేశామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పీఏసీఎస్ ప్రాంగణంలో రూ.29.46లక్షలతో నిర్మించిన అగ్రిమార్ట్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పలువురు రైతులకు నష్టపరిహారం, డెయిరీ లోన్లు, షిప్ లోన్ చెక్కులు అందజేశారు. అంతకుముందు భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు నర్సింహులు, కృష్ణంరాజు, సిద్దులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మధుసూదనాచారిని కలిసిన విశ్వబ్రాహ్మణ నాయకులు



ఎమ్మెల్సీ మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 3 : ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం మండల నాయకులు శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు కొండపర్తి బాల బ్రహ్మచారి, మండలాధ్యక్షుడు దాసోజు వెంకటేశ్వర్లు, యాదగిరి చారి, వెంకటచారి, విజమ్‌కుమార్, నాగభూషణ చారి, సురేశ్, జలంధర్‌చారి పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పూర్తికి చర్యలు : ఎమ్మెల్యే సామేల్

బుజిలాపురంలో క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, జనవరి 3 : మోత్కూరు, అడ్డగూడూరు మండలాల రైతులకు సాగు నీరందించే బునాదిగాని కాల్వ పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను శుక్రవారం పరిశీలించారు. కాల్వ పనులకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.266 కోట్లు కేటాయించిందన్నారు. అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువు వరకు కాల్వ పనుల పూర్తికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించారు. క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ ఎం.రజిత, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, నాగార్జున్‌రెడ్డి, వేణు, అంజయ్య, సత్యనారాయణ, బాలరాజు, మధు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జనవరి 3 : పట్టణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని భావనారుషిపేటలో అంగన్‌వాడీ భవనం, నారాయణగిరిలో దివీస్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. మండల సమాఖ్యకు మంజూరైన ట్రాక్టర్, 45 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఆవరణలో ఎన్ఆర్ఐ బండారు మయూర్‌రెడ్డి సహకారంతో అందజేసిన 20 స్మార్ట్ టీవీలను ఆయా స్కూళ్లకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ